నూతన ఆవిష్కరణల అడ్డాగా హైదరాబాద్

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): నూతన ఆవిష్కరణలకు ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిరపరుచుకుంటున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సత్వ నాలెడ్జ్ పార్క్‌లో ఎవర్‌నార్త్ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ జీసీసీ సెంటర్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పించనున్నదని, దీంట్లోభాగంగా తొలి విడుత వెయ్యి మంది ప్రతిభావంతులకు ఉద్యోగ అవకాశాలను లభించనున్నాయని, ఈ ఆధునిక కేంద్రం హైదరాబాద్‌లోని నిపుణుల సామర్థ్యాన్ని వినియోగించుకొని ఆరోగ్యరంగంలో ఐటీ వినియోగాన్ని మరింత విస్తృతపరుస్తున్నదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. భారత్‌లో ఏర్పాటు చేసిన తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఇదేనన్నారు. బెంగళూరుకు చెందిన సిగ్నా హెల్త్ సొల్యూషన్స్‌తో కలిసి భారత్‌లో డాటా, అనలిటిక్స్ సేవలు అందిస్తున్నది. ఈ భాగస్వామ్యం ద్వారా ఎవర్ నార్త్ 1.9 కోట్ల మంది భారతీయులకు ఆరోగ్య సేవలు అందిస్తున్నది. 30కి పైగా దేశాల్లో కార్యకలాపాలను విస్తరించిన ఎవర్‌నార్త్‌లో ప్రస్తుతం 75 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

హైదరాబాద్ ఆఫీస్‌కు గిరాకీ నై

తగ్గిన కొత్త ఆఫీస్ స్పేస్ సప్లై, లీజింగ్

25 శాతం చొప్పున పతనం

జూలై-సెప్టెంబర్‌కుగాను వెస్టియన్ నివేదిక

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేండ్లపాటు అత్యధిక డిమాండ్‌ను చూసిన హైదరాబాద్ రియల్టీకి ఇప్పుడు ఆదరణే కరువైపోయింది.

> ***అటు హౌజింగ్ మార్కెట్, ఇటు ఆఫీస్ మార్కెట్ రెండూ కుప్పకూలుతున్నాయి మరి. ఎన్నో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీలు విడుదల చేస్తున్న వరుస నివేదికలే ఇందుకు నిదర్శనం.***

తాజాగా దేశీయ రియల్టీపై అందులో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తీరుతెన్నులపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్టునిచ్చింది. ఇందులో ఈ పడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ స్పేస్ సప్లై, లీజింగ్ 25 శాతం పడిపోయినట్టు తేలింది.



ఈ రిపోర్టు.. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేల్చింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఆఫీస్ స్పేస్ గతంతో చూస్తే 25 శాతం తగ్గినట్టు పేర్కొన్నది. 4.1 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైనట్టు స్పష్టం చేసింది. అలాగే ఇదే సమయంలో లీజింగ్ కార్యకలాపాలు సైతం 25 శాతం క్షీణించి 2.79 మిలియన్ చదరపు అడుగుల వద్దే ఉన్నట్టు వెల్లడైంది.

న్యూఢిల్లీ, నవంబర్ 19: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరుగులకు బ్రేక్ పడిందా?.. సుమారు దశాబ్దకాలం కనిపించిన డిమాండ్ ఇప్పుడు కనుమరుగైపోతున్నదా?.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కన్సల్టెన్సీ ఏదైనా.. చెప్పేది మాత్రం ఒక్కటే. అదే.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో నిస్తేజం ఆవరిస్తున్నదని. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా నివేదిక సైతం ఇదే చెప్తున్నది. మంగళవారం వచ్చిన

రివర్స్ గేర్‌లో..

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందు గుర్తొచ్చేదే హైదరాబాద్. ఒకప్పుడు బెంగళూరు, ముంబైలకు ఈ ఘనత దక్కినా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సుమారు పదేండ్లపాటు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అందించిన సహకారంతో ఆ నగరాల స్థానంలోకి హైదరాబాద్ వచ్చి చేరింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఫార్మా, బయోసైన్స్, ఏవియేషన్, డాటా సెంటర్లు ఇలా అన్నింటికీ హైదరాబాదే ప్రధాన కేంద్రంగా విరాజిల్లింది. కానీ ఇప్పుడు ఆ ఉత్సాహం సన్నగిల్లింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆఫీస్ స్పేస్ సప్లై కూడా అందుకు తగ్గట్టుగానే తగ్గుతూ వస్తున్నది. దీనిపై రియల్టీ వర్గాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.

ఢిల్లీ, బెంగళూరుల్లో..

ఓ వైపు హైదరాబాద్‌లో కొత్తగా వచ్చే ఆఫీస్ స్పేస్ క్షీణిస్తుంటే.. మరోవైపు బెంగళూరు, ఢిల్లీల్లో అది పెరుగుతూపోవడం గమనార్హం. ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో అందుబాటులోకి వచ్చిన నూతన ఆఫీస్ స్పేస్ 3.6 మిలియన్ చదరపు అడుగులు. గతంతో పోల్చితే 33 శాతం ఎక్కువ. అలాగే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనూ 2.3 మిలియన్ చదరపు అడుగులకు ఎగిసింది. మునుపటితో చూస్తే ఇది ఏకంగా 360 శాతం పెరగడం విశేషం. ముంబైలో 0.90 మిలియన్ చదరపు అడుగులతో యథాతథంగా కొత్త ఆఫీస్ స్పేస్ సరఫరా ఉన్నది. చెన్నైలో స్వల్పంగా తగ్గగా, కోల్‌కతాలో ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్ సప్లైనే లేదని వెస్టియన్ చెప్పింది. పుణెలో మాత్రం 26 శాతం తరుగుదల కనిపించింది. దీంతో హైదరాబాద్‌సహా దేశంలోని ఈ ఏడు ప్రధాన నగరాల్లో ఓవరాల్‌గా మార్కెట్‌లోకి కొత్త ఆఫీస్ స్పేస్ రాక 4 శాతం పడిపోయి జూలై-సెప్టెంబర్‌లో 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్టు వెస్టియన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

లీజింగ్‌లో..

ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో లీజింగ్ కార్యకలాపాలు 84 శాతం ఎగిసి 6.63 మిలియన్ చదరపు అడుగులకు చేరుకున్నాయి. పుణెలో 112 శాతం పెరిగి 2.33 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. చెన్నైలో లీజింగ్ కార్యకలాపాలు యథాతథంగానే ఉండగా, ముంబైలో స్వల్ప క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 17 శాతం, కోల్‌కతాలో 45 శాతం తగ్గాయి. ఇక బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో డిమాండ్ ఉన్నట్టు వెస్టియన్ చెప్తున్నది.

ఇక బ్యాంకుల వంతు

నాలుగు బ్యాంకుల్లో వాటా విక్రయించే దిశగా కేంద్రం

న్యూఢిల్లీ, నవంబర్ 19: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో వాటాను విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. సెబీ మార్గదర్శకాలకు లోబడి నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వాటాను విక్రయించబోతున్నది. వీటిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్‌లు ఉన్నాయి. వీటిలో సెంట్రల్ బ్యాంక్‌లో కేంద్రానికి 93 శాతం వాటా ఉండగా, ఇండియన్ ఓవర్‌సీస్‌లో 96.4 శాతం, యూకోలో 95.4 శాతం, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్‌లో 98.3 శాతం వాటా ఉన్నది. మార్కెట్ రూల్స్ ప్రకారం స్టాక్ మార్కెట్లో లిస్టైన సంస్థల్లో పబ్లిక్ షేరుహోల్డర్లు 25 శాతం వాటా కలిగివుండాలనే నిబంధనకు అనుగుణంగా కేంద్రం ఈ వాటాలను విక్రయించడానికి సిద్ధమైంది. ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనున్న ఈవాటాను ఎప్పటిలోగా, ఎంత శాతం వాటా విక్రయించేదానిపై ఇంకా స్పష్టత రాలేదు.

అర్వతో ఫ్యూర్ ఈవీ ఒప్పందం

హైదరాబాద్, నవంబర్ 19: రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విక్రయ సంస్థ ఫ్యూర్ ఈవీ.. అంతర్జాతీయ మార్కెట్‌పై దృష్టి సారించింది. మధ్యప్రాచ్యం, ఆఫ్రికా దేశాల్లో తన వాహనాలను విక్రయించడానికి అర్వ ఎలక్ట్రిక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నది. అక్కడి మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి డిస్ట్రిబ్యూషన్, ఎలక్ట్రిక్ మోటర్‌సైకిళ్లను విక్రయించడానికి ఈ ఒప్పందం దోహదం చేయనున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో భాగంగా వచ్చేరెండేండ్లలో 50 వేల యూనిట్ల ఎక్రోడ్రైవ్, ఈట్రైస్ట్ ఎక్స్ మోటార్‌సైకిళ్లను సరఫరా చేయనున్నది.

రెడ్డీస్ ప్లాంట్‌పై యూఎస్ అభ్యంతరాలు

హైదరాబాద్, నవంబర్ 19: ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌కు అమెరికా నియంత్రణ మండలి గట్టి షాకిచ్చింది. హైదరాబాద్‌కు సమీపంలోని బొల్లారం వద్ద ఉన్న ప్లాంట్‌ను అమెరికా హెల్త్ రెగ్యులేటరీ తనిఖీ చేసి ఏడు అభ్యంతరాలతో ఫామ్ 484 జారీ చేసిందని సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. బొల్లారం వద్ద ఉన్న ఏపీఏ తయారీకేంద్రం(సీటీవో-2)ను నవంబర్ 13 నుంచి 19 వరకు తనిఖీ చేశారు.

గోల్డ్ లోన్లకూ ఈఎంఐలు

పరిచయం చేసే యోచనలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు

రుణాల మంజూరులో లోపాల్ని గుర్తించిన ఆర్బీఐ

న్యూఢిల్లీ, నవంబర్ 19: గోల్డ్ లోన్లకూ త్వరలో ఈఎంఐలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం గృహ, వాహన, వ్యక్తిగత, విద్యా తదితర రుణాలకే నెలవారీ వాయిదా చెల్లింపుల (ఈఎంఐ) సౌకర్యం ఉన్నది. బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే అప్పులకు ఈ సదుపాయం లేదు. అయితే ఈ రుణాల మంజూరులో ఆర్బీఐ రకరకాల లోపాలను గుర్తించింది. దీంతో బ్యాంకులు, గోల్డ్ లోన్ కంపెనీల వంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు బంగారంపై రుణాలకూ ఈఎంఐలను తేవాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇదీ సంగతి..

బంగారు ఆభరణాలను తనఖా పెట్టి తీసుకునే రుణాల్లో లోపాలను గుర్తించామని ఈ సెప్టెంబర్ 30న ఓ సర్క్యులర్‌లో ఆర్బీఐ తెలిపింది. విలువ, పరిశీలన, రుణగ్రహీత ఆర్థిక సామర్థ్యం, వేలం వంటి అంశాల్లో బ్యాంకులు, రుణదాతలు నిర్లక్ష్యం చేస్తున్నారన్నది. తీసుకున్న అప్పును తిరిగి చెల్లిస్తారా? లేదా? అన్నది చూడాలని ఆర్బీఐ అంటున్నది. దీంతో ఈఎంఐ ఆధారిత వ్యవస్థను గోల్డ్ లోన్లకూ తేవాలనుకుంటున్నట్టు బ్యాంకర్లు చెప్తున్నారు. కాగా, సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకులు రూ.1.4 లక్షల కోట్ల గోల్డ్ లోన్లను ఇచ్చాయి. గతంతో పోల్చితే 51 శాతం పెరిగాయి.

హైదరాబాద్‌లో జెప్టో కేఫ్

న్యూఢిల్లీ, నవంబర్ 19: ఈ-కామర్స్ జెప్టో తాజాగా కేఫ్ సర్వీసులను కూడా ప్రారంభించింది. ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, బెంగళూరుల్లో 120 కేఫ్స్‌లను ఏర్పాటు చేసిన సంస్థ..త్వరలో హైదరాబాద్‌లో అడుగపెట్టబోతున్నట్లు ప్రకటించింది. 2026 నాటికి కేఫ్ వ్యాపారం ద్వారా రూ.1,000 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్న సంస్థ.. అందుకు తగ్గట్టుగానే తన వ్యాపారాన్ని శరవేగంగా విస్తరిస్తున్నట్లు జెప్టో సీఈవో అదిత్ పాలిచా తెలిపారు. పది నిమిషాల్లో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించే సర్వీసులకు అనూహ్యంగా స్పందన లభించిందని, ఇదే క్రమంలో గతేడాదిగా మా బృందం కేఫ్‌ల కోసం ఎంతో పరిశోధన చేశారని, చేతితో తయారు చేసిన బ్రూయింగ్ టెక్నికల్‌ను ఉపయోగించి కాఫీను తయారు చేసే యంత్రాలను సేకరించినట్లు, తద్వారా కస్టమర్లకు కాఫీని అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కేఫ్ సర్వీసుల్లో 148 ఐటమ్స్‌ను అందిస్తున్నట్లు, బుకింగ్ చేసుకున్న పది నిమిషాల్లో ఇస్తున్నామన్నారు.

వరుస పతనాలకు బ్రేక్

సెన్సెక్స్ 239, నిఫ్టీ 65 పాయింట్ల లాభం

ముంబై, నవంబర్ 19: దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. బ్యాంకింగ్, ఐటీ, వాహన షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగు రోజులుగా నష్టపోయిన సూచీలు ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 239.37 పాయింట్లు అందుకొని 77,578.38 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ ఏడు రోజుల పతనం నుంచి లాభాల్లోకి మళ్లింది. మార్కెట్ ముగిసే సమయానికి 64.70 పాయింట్లు అందుకొని 23,518.50 వద్ద స్థిరపడింది. గత ఏడు సెషన్లలో నిఫ్టీ 1,030 పాయింట్లు లేదా 4.3 శాతం పతనం కాగా, సెన్సెక్స్ 3,000 పాయింట్లు తగ్గి 77,300కి పడిపోయిన విషయం తెలిసిందే. ఎఫ్ఐఐలు అమ్మకాలకు మొగ్గుచూపడం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు, అమెరికా బాండ్ ఈల్డ్ బలపడటం సూచీల పతనానికి ప్రధాన కారణాలు. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడగా..రిలయన్స్, ఎస్బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి.

ఉచిత పశువైద్య శిబిరం

గీసుగొండ, నవంబర్ 19: నందనాయక్‌తండాలో పశు వైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఉచితంగా గర్భకోశ వ్యాధులకు పరీక్ష చేసి మందులు పంపిణీ చేశారు. దీంతోపాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో జేవీవో రజిత, సతీశ్, గోపాల మిత్ర ఇస్మాయిల్, సిబ్బంది పాల్గొన్నారు.

సర్కారు బడికి క్రీడా సామగ్రి అందజేత

చెన్నారావుపేట, నవంబర్ 19: ఉప్పరపల్లి జడ్పీహెచ్ఎస్‌కు రూ. 10 వేల క్రీడా సామగ్రిని అందజేసినట్లు హెచ్ఎం జయమంగళవారం తెలిపారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి అందె యాదగిరి అమెరికాలోని ఫైజర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా యాదగిరి ఏటా తనకు తోచిన సాయం అందిస్తున్నట్లు హెచ్ఎం చెప్పారు.

గ్రంథాలయాల్లో ఇన్‌చార్జిల పాలన

- **గ్రంథాలయాల అధికారులుగా పార్ట్‌టైం వర్కర్లు**
- **నామమాత్రంగా వారోత్సవాలు**
- **ఏడాది కావొస్తున్నా భర్తీ కాని చైర్మన్ పదవులు**

పోచమ్మమైదాన్, నవంబర్ 19: జిల్లాలోని శాఖ గ్రంథాలయాలు సగం వరకు ఇన్‌చార్జిలతో నడుస్తున్నాయి. ఇందులో కొన్ని గ్రంథాలయాలు పార్ట్‌టైం వర్కర్లతో పని చేస్తున్నాయి. అలాగే, ఈ ఏడాది నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా గ్రంథాలయ వారోత్సవాలకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఇంతవరకు హాజరు కాకపోవడంతో ఉత్సవాల్లో నిరుత్సాహం కనిపించింది. వరంగల్ జిల్లా కేంద్ర గ్రంథాలయం పరిధిలో 12 శాఖ గ్రంథాలయాలు, నాలుగు గ్రామ గ్రంథాలయాలు పని చేస్తున్నాయి. ఇందులో సగం వరకు ఇన్‌చార్జి గ్రంథాలయాల అధికారులు, ఆరుచోట్ల నామమాత్రం వేతనం పొందుతూ పార్ట్‌టైం వర్కర్లు, మూడుచోట్ల ఔట్‌సోర్సింగ్‌పై గ్రంథాలయాల అధికారులుగా పనులు చేస్తూ నడిపిస్తున్నారు. అలాగే, జిల్లావ్యాప్తంగా ముగ్గురే రెగ్యులర్ గ్రంథాలయాల అధికారులు, మిగిలిన చోట్ల ఇన్‌చార్జిలుగా పని చేస్తున్నారు. నర్సంపేటలోని రెగ్యులర్ గ్రంథాలయాధికారి నెక్కొండకు, వర్ధన్నపేట రెగ్యులర్ రాయపర్తికి, వరంగల్ రెగ్యులర్, భూపాలపల్లి, మహబూబాబాద్‌కు ఇన్‌చార్జి సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదే క్రమంలో ఖానాపురం, చెన్నరావుపేట, సంగెం, పర్వతగిరి, గీసుకొండ, వరంగల్ మండలాల్లో రెండు మండలాలకు కలిపి ఒక్కరే గ్రంథాలయాధికారిగా పని చేస్తున్నారు. దుగ్గొండి, నల్లబెల్లి, ఉర్సులో పార్ట్‌టైం వర్కర్లతో నడుస్తున్నాయి. అలాగే, ఔట్‌సోర్సింగ్‌పై ఖానాపురం, గీసుకొండ, పర్వతగిరి మండలాలతో గ్రంథాలయాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో వరంగల్ జిల్లా కేంద్ర గ్రంథాలయ అధికారి శ్రీలత భూపాలపల్లి, మహబూబాబాద్ గ్రంథాలయ సంస్థలకు ఇన్‌చార్జి సెక్రటరీగా, హనుమకొండ గ్రంథాలయ సంస్థ సెక్రటరీ శశిజాదేవి వరంగల్ గ్రంథాలయ సంస్థకు ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు.

వరంగల్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయం

నామమాత్రంగా గ్రంథాలయ వారోత్సవాలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి గ్రంథాలయ వారోత్సవాలను నామమాత్రంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ పాలనలో మండలాల్లో సైతం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ ఏడాది జిల్లా కేంద్రానికి పరిమితం చేశారు. అలాగే, ఈ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు కాని, ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంతో ఉత్సవాలు చప్పగా సాగుతున్నాయి. ఇక ఏడాది కావొస్తున్నా గ్రంథాలయ సంస్థలకు చైర్మన్ల నియామకం ఆచూకీ లేదు. దీంతో చైర్మన్ల హడావుడి కూడా లేకపోవడంతో వారోత్సవాల్లో నిరుత్సాహం కనిపిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఉన్నతాధికారులు కులగణన సర్వే, గ్రూప్-3 పరీక్షల బిజీ షెడ్యూల్ వల్ల లేదని చెబుతున్నారు. ఇక ప్రజాప్రతినిధులు హనుమకొండ సీఎం పర్యటన నేపథ్యంలో బీజీలో ఉన్నందున రాలేకపోయారని నాయకులు పేర్కొంటున్నారు.

నర్సింహులపేట మోడల్ స్కూల్

అడ్మిషన్లు ఇక్కడ.. చదివేదెక్కడో?

- **ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పేర్లు**
- **చదివేది మాత్రం ప్రైవేట్‌లో..**
- **అర్హులైన విద్యార్థులకు అన్యాయం**
- **చోద్యం చూస్తున్న విద్యాశాఖాధికారులు**

నర్సింహులపేట, నవంబర్ 19: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చ దివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు ఎంసెట్, ఐఐఐటీ, నవోదయ వంటి వాటిలో మార్కు లు తక్కువగా వచ్చినా సీటు లభిస్తుంది. దీన్ని ఆసరా గా చేసుకుని కొందరు మధ్యవర్తులు తమ పలుకుబడితో పాఠశాల, మోడల్ స్కూల్లోని ఇంటర్‌లో అడ్మిషన్లు వేస్తుండగా, సదరు విద్యార్థులు ప్రైవేట్‌లో చదువుతున్నారు. దీంతో అర్హులకు అన్యాయం జరుగుతు న్నా సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 10వ తరగతి ప్ర భుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఐఐఐటీలో మొదటిస్థానం ఉంటుంది. ఇంటర్ తర్వాత ఎంసెట్‌లో 10వేలపైన ర్యాంకు వచ్చినా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచి కళాశాలతోపాటు ఫీజురీయింబర్స్‌మెంట్ వస్తుంది. రూరల్ పాఠశాలలో 5వ తరగతి చ దివే విద్యార్థులకు నవోదయలో తక్కువ ర్యాంక్ వచ్చి నా సీటు వచ్చే అవకాశం ఉండడంతో కొందరు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు చేసి ప్రైవేట్‌లో చదివిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్‌లో సుమారు 10మంది, 6 నుం చి 9వ తరగతి వరకు 30మంది పాఠశాలకు రాకుండా ఉంటున్నారని, వారి పేర్లు ఇక్కడ ఉండి ఎక్కడో చదువుకుంటున్నట్లు తెలుస్తున్నది. దీనికి తోడు కొన్ని పాఠశాలల్లో అడ్మిషన్లు ఇక్కడ ఉన్న వారు మాత్రం ఐఐఐటీ, నవోదయ వంటి కోచిం గ్ కోసం ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఇన్‌చార్జి ఎంఈవో రా మ్మోహన్‌రావు మాట్లాడుతూ ఈ విషయం నా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మాట్లాడుతున్న లక్ష్మీ శాంతి

ఘనంగా బాలల హక్కుల దినోత్సవం

నర్సంపేట, నవంబర్ 19: బాల్యంలోనే బాలలు సరైన మార్గాన్ని ఎంచుకోవాలని మహిళా జైలు సూపరింటెండెంట్ లక్ష్మీ శాంతి సూచించారు. పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సంజీవని ఆశ్రమంలో మంగళవారం బాలల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు బంగారు భవిష్యత్ నిర్మాణం కోసం ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ డాక్టర్ కె.అనితారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆటాపాటలతో విద్యనభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో డాన్ బాస్కో డైరెక్టర్ థామస్ కోసి, సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ ఆకులపల్లి సుధాకర్, పరికి సుధాకర్, మాతృభూమి సంస్థ నిర్వాహకులు డాక్టర్ మోహన్ రావు, వినోద, కుసుమ భద్రయ్య, బెజ్జంకి ప్రభాకర్, సుదర్శన్, సురేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి

గిర్మాజీపేట, నవంబర్ 19: చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ బీ సాంబశివరావు ఒక ప్రకటనలో సూచించారు. చలివల్ల జలుబు, దగ్గు, జ్వరం, శ్వాశ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉందని డీఎంహెచ్‌వో హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లల్లో ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ కారణంగా నిమోనియా బారినపడి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ వల్ల శ్వాశ సంబంధ వ్యాధులు తలెత్తుతాయని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గుతుందన్నారు. పిల్లలకు స్వెట్టర్లు, చెవుల్లో గాలి చొరబడకుండా టోపీలు, కాళ్లుచేతులకు సాక్స్, గ్లౌవ్స్ వేయాలన్నారు. పిల్లలకు అవసరమైన టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు డాక్టర్ సాంబశివరావు సూచించారు.

'సూపర్ స్పెషాలిటీ'కి బోరు బావి

- **బాలవికాస తోడ్పాటుతో ఏర్పాటు**
- **నేడోరోపో మోటర్ బిగించడంతో నీటి సమస్యకు పరిష్కారం**
- **'నమస్తే తెలంగాణ'కు స్పందన**

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 19: కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో మంగళవారం బోరుబావి తవ్వించారు. చాలా రోజులుగా దవాఖాన అవసరాలను తీర్చడానికి అధికారులు తీసుకున్న చర్యలతో పాటు బాలవికాస తోడ్పాటునందించింది. ఈ నెల 10వ తేదీన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన 'సూపర్ స్పెషాలిటీకి నీళ్ల కరువు' కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో బాలవికాస తోడ్పాటుతో హాస్పిటల్ ఆవరణలోని పార్కింగ్ ప్రాంతంలో బోరు బావిని తవ్వించారు. నేడో రోపో మోటర్ బిగించడంతో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది.

కేఎంసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో తవ్వించిన బోరుబావి

హాస్పిటల్ అవసరాలను తీర్చడానికి ముందుకు వచ్చిన బాలవికాస సంస్థకు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న చిన్నబాయి

గీసుగొండ, నవంబర్ 19: మహిళలు చట్టాలపై అవగాహనతోపాటు లింగ వివక్ష లేకుండా పిల్లలను పెంచాలని సీహెచ్‌వో చిన్నబాయి అన్నారు. గంగదేవిపల్లిలో మంగళవారం సర్వోదయ యూత్ ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, తల్లిదండ్రులు లింగ వివక్ష లేకుండా చదివించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూదన్‌రెడ్డి, కిరణ్, సర్వోదయ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, కో ఆర్డినేటర్ అక్తర్‌పాషా పాల్గొన్నారు.

శ్మశానంలో అఘోరీ నాగసాదు

కరీమా